జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
మంగళవారం | 2 | జూన్ | 2026 ◆ పేజీలు : 6

## ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రజల

మిగతా 2 లో...




- జూన్ 1 నుంచి 12 వరకు పర్యావరణ సంరక్షణపై ప్రత్యేక కార్యక్రమాలు
- ప్లాస్టిక్ వినియోగం తగ్గించి, నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి
- పులిగుండాల ఎకో టూరిజం,పర్యావరణ పరిరక్షణ,ప్లాస్టిక్ వాడకం నివారణ పోస్టర్ లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

## పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యతగా భావించి ప్రకృతి సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పిలుపునిచ్చారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డితో కలిసి పులిగుండల ఎకో టూరిజం ప్రాజెక్టు,పర్యావరణ పరిరక్షణ,ప్లాస్టిక్ వాడకం నివారణ పోస్టర్ లను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జూన్ 1 నుంచి జూన్ 12 వరకు పర్యావరణ సంరక్షణ అంశంపై జిల్లా వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించేందుకు కార్యాచరణ సిద్ధం

మిగతా 2 లో...

## సంక్షేమ పథకాలకు పుట్టినిల్లు కాంగ్రెస్ పార్టీ

### ఎమ్మెల్యే రాగమయి



**5 ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశాలలో ఎమ్మెల్యే**

**సత్తుపల్లి జూన్ 01 (ప్రజాజ్యోతి)** పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో గల 4వ వార్డు లో ఒక్కరోజే,ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను, నిర్మాణం పూర్తి చేసుకున్న ఐదుగురు లబ్ధిదారుల గృహ ప్రవేశాలను సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ గృహప్రవేశాలను ప్రారంభించారు. లబ్ధిదారుల దంపతులకు నూతన వస్త్రాలు అందించి, త్వరగా నిర్మాణం పూర్తి చేసుకున్నందుకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోనే సత్తుపల్లి నియోజకవర్గం నెంబర్ 1 పొజిషన్లో ఉందని, సంక్షేమ పథకాలకు పుట్టినిల్లు కాంగ్రెస్ పార్టీ అని, నిరుపేదల కళ్ళలో ఆనందం చూసేది, నిరుపేదలకు చిరకాలమైన కోరిక ఇల్లు అని, ఇంటి నిర్మాణం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఆనందం వ్యక్తం చేశారు. 2వ విడతలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ దేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ

మిగతా 2 లో...

## వామ్మో ఖమ్మం సర్కార్ దవాఖాన..

- ఆక్సీజన్ అందడం లేదని ఆసుపత్రికి పోతే చెయ్యి తీసేసిన దారుణం



**వైరా జూన్ 1 ప్రజాజ్యోతి** శిశువుకి ఆక్సిజన్ అందటం లేదని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి పోతే ఏకంగా చేయి తీసేసిన దారుణ ఘటన చోటు చేసుకుంది ఖమ్మం జిల్లా వైరా మండలం పుణ్య పురం గ్రామానికి చెందిన పేద కుటుంబానికి చెందిన వాగదాని రేణుక మగ శిశువుని మార్చి మాసంలో ఆక్సిజన్ అందటం లేదని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుపోతే ఏకంగా చేయి తీసేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విషయం తెలుసుకున్న తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కలవకుంట్ల కవితమ్మ స్పందించి ముగ్గురు మంత్రులు ఉన్నా జిల్లాలో ప్రాణాలు కాపాడాల్సిన వైద్యరంగం

మిగతా 2 లో...

## సింగరేణిలో బొలెరో వాహనాన్ని ఢీ కొట్టిన డంపర్

- 30 నిమిషాలు నరకాన్ని అనుభవించిన డ్రైవర్
- స్వల్ప గాయాలతో బయటపడిన మేనేజర్



**సత్తుపల్లి జూన్ 01 (ప్రజాజ్యోతి)** సత్తుపల్లి జేవియర్ ఓ.సి లో సోమవారం ఓ.సి పనిచేస్తున్న డంపర్ , సింగరేణి పనులను పరిశీలించడానికి వెళ్లిన మేనేజర్ బొలెరో వాహనాన్ని డంపర్ ఢీ కొట్టింది. ఖాళీగా ఉన్న డంపర్ మధ్యాహ్నం 12:00 గంటల సమయంలో బయట వస్తుండగా, మేనేజర్ వాహనం జంక్షన్ వద్ద క్రాస్ అయ్యే సమయంలో, చూసుకోకుండా వెళ్లడంతో డంపర్ ముందు చక్రం ఢీకొని,దాంట్లో ఇరుక్కుపోయింది. కొంత దూరం అలానే ఈడ్చుకొని వెళ్ళటంతో, గమనించిన డంపర్ డ్రైవర్ వాహనాన్ని ఆపగా, సింగరేణి క్రేన్ సహాయంతో, పలువురు ఆ సంఘటన స్థలానికి

మిగతా 2 లో...

# సింగరేణిలో బొలెరో వాహనాన్ని ఢీ కొట్టిన డంపర్



(మొదటి పేజీ తరువాయి...)

చేరుకొని 30 నిమిషాలకు కష్టపడగా డ్రైవర్ ప్రాణాలతో బయటపడ్డాడు. బొలెరో వాహనంలో ఇరుక్కుపోయిన డ్రైవర్ నానా ఇబ్బందులు పడ్డాడు. అత నిని కొత్తగూడెం ఆస్పత్రికి మెరుగైన వైద్యం కోసం తరలించారు. బొలెరో వాహనం పూర్తిగా నుజ్జు నుజ్జు అయింది. దానిలో ప్రయాణిస్తున్న మేనేజర్ కు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

## వామ్మో ఖమ్మం సర్కార్ దవాఖాన..

(మొదటి పేజీ తరువాయి...)

అస్తవ్యస్తంగా ఉన్నదని తెలియజేసినారు. వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించి శిశువు చెయ్యి పోవటానికి కారణమైన వైద్యులను సస్పెండ్ చేసి తక్షణమే ప్రభుత్వం బాధితులకు 25 లక్షలు ఎక్స్‌గ్రేసియా డిపాజిట్ చేయాలని కవితమ్మ హైదరాబాద్ ప్రెస్ మీట్ లో చెప్పటంతో రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (హెచ్ఆర్సీ) కదిలింది. సుమోటోగా కేసు తీసుకొని ఖమ్మం డి ఎం హెచ్ ఓ 20 రోజుల్లో హెచ్ఆర్సీకి నివేదిక ఇవ్వాలని నోటీసు ఇవ్వడం జరిగింది. వైరా మండలం పుణ్యపురం గ్రామానికి చెందిన పేద దంపతుల శిశువుని అంగవై కల్యం చేసిన ప్రభుత్వం తక్షణమే టిఆర్ఎస్ అధినేత కలవకుంట్ల కవితమ్మ చెప్పినట్టు శిశువు పేరు మీద 25 లక్షలు నష్టపరిహారంగా డిపాజిట్ చేసి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని టిఆర్ఎస్ వైరా నియోజకవర్గ ఇన్చార్జి గౌరవరపు జగదీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి...)

అర్జీలను స్వీకరించారు.కామేపల్లి మండలం సాతాని గూడెం గ్రామానికి చెందిన కన్నేటీ రంగయ్య ముచ్చర్ల రెవెన్యూ గ్రామ పరిధిలో సర్వే నెంబర్ 255, 262లో ఆరు ఎకరాల 20 గుంటలు వ్యవసాయ సాగు భూమి ఉందని, ఈ పొలంలోకి వెళ్ళుటకు దారి చూపించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహ సిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం రూరల్ మండలం గోళ్ళపాడు గ్రామానికి చెందిన ఎం.వెన్నెల తనకు తల్లి తండ్రులు లేరని, 10వ తరగతి ఉత్తీర్ణత 493 మార్కులతో సాధించడం జరి గిందని, తనకు ఎం.పి.హెచ్.డబ్ల్యూలో సీట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్.సి.ఓ బీసీ సంక్షేమ శాఖకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకో వాలని కలెక్టర్ తెలిపారు.చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన కె.వెంకటేశ్వర్లు భవన నిర్మాణ కార్మికులకు అందించే ప్రసూతి ఆర్థిక సహాయం తనకు అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, లేబర్ అధికా రికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత

(మొదటి పేజీ తరువాయి...)

చేసినట్లు తెలిపారు.పర్యావరణాన్ని కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొంటూ,ప్రకృతిని సంరక్షిస్తేనే భవిష్యత్ తరాలకు మెరుగైన జీవన వాతావ రణాన్ని అందించగల మన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించుకోవాలని, పూర్తి స్థాయిలో నిరోధించేందుకు అందరూ సహకరించా లని సూచించారు. నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని తెలిపారు.మొక్కలను కాపాడితేనే భవిష్యత్ తరాల జీవనం మెరుగ్గా ఉంటుం దని, సోమవారం పర్యావరణ పరిరక్షణలో నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలు మనల్ని క్షమించరని అన్నారు. జిల్లాలో పచ్చదనాన్ని పెంపొందించే దిశగా విస్తృతంగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొ న్నారు.ఈ పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి కార్యాలయ సిబ్బంది, జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి అధ్యక్షులు ఆమోదంతో సత్తుపల్లి నియోజకవర్గంలోని మండల,పట్టణ అధ్యక్షుల నియామకం

- **జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్య నారాయణ గౌడ్**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవ రెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆమో దంతో సత్తుపల్లి నియోజకవర్గంలోని తల్లాడ మండల అధ్యక్షులుగా గొడుగు నూరి లక్ష్మీరెడ్డిని, కల్లూరు మండల మండల అధ్యక్షులుగా పోట్రూ అర్జున రావు,పెనుబల్లి మండల అధ్యక్షులుగా పంది వేంకటేశ్వరరావు,సత్తుపల్లి మం డల అధ్యక్షులుగా భీమిరెడ్డి సుబ్బారెడ్డి, వేంసూరు మండల అధ్యక్షులుగా కాస ర చంద్రశేఖరరెడ్డి లను,సత్తుపల్లి పట్ట ణ అధ్యక్షులుగా గాదె చిన్నకేశవరావు, కల్లూరు పట్టణ అధ్యక్షులుగా షేక్ ఉస్మాన్ లను నియమించినట్లు తెలియ జేశారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రె స్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారా యణ గౌడ్ మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా కాంగ్రెస్ పార్టీకి సేవలు అం దించిన మాజీ మండల అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా అధినాయకత్వ సహకారంతో పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు, అదే విధంగా నూతనంగా సత్తుపల్లి నియోజకవర్గ మండల , పట్టణ అధ్యక్షులకు అభినందనలు తెలి పారు.అదే విధంగా సత్తుపల్లి మండల, పట్టణ అధ్యక్షుల నియామకానికి సహ కరించిన టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, సత్తుపల్లి ని యోజకవర్గ శాసనసభ సభ్యులు మట్టా రాగమయి దయానంద్ కు,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు, మంత్రి వర్యులు తుమ్మల నాగే శ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ కేంద్ర మంత్రి వర్యులు రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి,పార్లమెం ట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లకు ధన్యవాదాలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్య నారాయణ గౌడ్.

## మట్టా కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



**సత్తుపల్లి జూన్01(ప్రజా జ్యోతి)** పట్టణం లోని ఆషా హాస్పిటల్ రోడ్ లో గల మట్టా దయానంద్ విజయకుమార్ వారి అన్న, మట్టా బాబురావు గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యం తో మృతి చెందినారు.సోమవారం ఆయన దశ దిన కర్మ కావటం తో,సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి,ఘన నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యు లకు సంతాపం,సానుభూతి వ్యక్తం చేశారు.సంతాపం వ్యక్తం చేసిన వారిలో మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,గాదె చెన్నారావు,కుటుంబ సభ్యులు ఉన్నారు.

## మున్సిపాలిటీ అధికారులు ఏర్పాటు చేసిన చలివేంద్రం



**వైరా జూన్ 1 ప్రజా జ్యోతి** ఈ ఏడాది మార్చి మాసం నుండి ఎండలు మండుతు న్నాయి ఏప్రిల్ మాసంలో సామాజిక కార్యకర్త పూర్ణకంటి రామారావు అభ్యర్థన మేరకు అప్పటి మున్సిపల్ కమిషనర్ గురులింగం పాత బస్టాండ్ సెంటర్లో, రింగ్ రోడ్డు సెంటర్లో ప్రజల దాహార్తి తీర్చడం కోసం చలివేంద్రాలని ఏర్పాటు చేశారు. గ్రీన్ క్లాత్ తో షెడ్డు ఏర్పాటు చేసి మట్టి కుండలు, ప్లాస్టిక్ గ్లాసులు ఏర్పాటు చేసి ప్రతిరోజు ఉదయం మున్సిపల్ సిబ్బందితో మంచినీరు కుండల్లో పోయించారు. ఆయన ఏప్రిల్ మాసంలోనే బదిలీపై చిట్యాలకి వెళ్లిపోయారు. అనంతరం మున్సి పల్ అధికారులు ప్రజలకు మంచినీళ్లు పోయటానికి మనిషిని పెట్టలేదు. దాంతో, మతిస్థిమితం లేని వాళ్ళు కుండలో చేతులు పెట్టి గెలగటం చేస్తున్నారు. కుక్కలు చల్లదనానికి మంచినీటి కుండల పక్కనే శాద తీరటం చేస్తున్నాయి. మున్సిపల్ అధికారులు కుండలో నీళ్లు పోసి చేతులు దులుపుకోవడంతో చలివేంద్రాలు దుర్భ రంగా మారాయి. ఈ ఫోటోలో కనిపిస్తున్న చలివేంద్రం వైరా రింగ్ రోడ్డు చౌరస్తా వద్ద ఇండోర్ స్టేడియం ఎదురుగా ఏర్పాటు చేసిన చలివేంద్ర దృశ్యం ప్రజల సొమ్ముతో చలివేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ ప్రజల దాహార్తి తీర్చడానికి పనికి రాకుండా ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు.

## సంక్షేమ పథకాలకు పుట్టినిల్లు కాంగ్రెస్





(మొదటి పేజీ తరువాయి...)

మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, వ్యవ సాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నా రావు,వార్డ్ కౌన్సిలర్ గ్రాండ్ మౌలాలి, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అభి మానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏఎస్సై ఉద్యోగన్నతి పొందిన పోలీస్ అధికారులను అభినందించిన సీపీ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** వివిధ పోలీస్ స్టేషన్ లలో హెడ్ కానిస్టేబుల్ గా నిరంతరంగా సేవలందించి ఏఎస్సై (అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్) గా ఉద్యోగ న్నతి పొందిన నలుగురు పోలీస్ అధికారులు ఎస్.కె .దొరసాని,ఎన్.శ్రీనివాస రాజు,.జెడ్ .ఆదినారాయణ,జి.నాగేశ్వరరావు లను పోలీస్ కమిషనర్ కార్యాల యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి,అభి నందనలు తెలియజేశారు.పదోన్నతి పొంది మహబూబాబాద్ జిల్లా కు బది లీపై వెళ్ళనున్నారు.

# అర్ధరాత్రి రోడ్లపై హద్దుమీరి ప్రవర్తించిన యువకులపై సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ ట్రోఫీ గెలుచుకున్న ఆనందంలో ఖమ్మం నగరంలో అర్ధరాత్రి రోడ్లపై హద్దుమీరి ప్రవర్తించిన యువకులపై సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి అదుపులోకి తీసుకునట్లు టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. గత రాత్రి ఖమ్మం జడ్పీ సెంటర్లో కొంత మంది యువకులు రోడ్లపైకి వచ్చి మోటార్ సైకిల్ పై త్రిబుల్ రైడింగ్, విన్యాసాలు చేస్తూ చక్కర్లు కొడుతూ సైలెన్సర్ల మోతతో రోడ్లపై వెళ్లే ప్రజలకు, వాహనదారులకు అసౌకర్యం కలిగించి టపాసులు కాలుస్తూ ప్రజ



లకు భయాందోళన గురి చేసిన ఏడు గురు యువకుల పై సిటీ పోలీస్ పబ్లిక్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి ఐదు మోటర్ సైకిల్ లను సీజ్ చేసినట్లు తెలిపారు. సిసిటీవీ ఫుటేజ్ ఆధారంగా మరి కొంతమంది యువకులను గుర్తించి కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు.పుట్టినరోజు పేరిట,పార్టీలు చేసుకుంటూ అర్ధరాత్రి సమయాల్లో నగరంలో తాగి రోడ్లపై ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే కేసులు నమోదు చేయడం తప్పవని అన్నారు. చదువుకునే యువత కేసుల్లో ఇరుకుంటే భవిష్యత్తులో ఎలాంటి ప్రైవేట్,ప్రభుత్వ ఉద్యోగాలు రాకుండా పోతాయని,తల్లిదండ్రులు కూడా పిల్లల్ని రాత్రి పది గంటల తర్వాత బైక్ లు ఇచ్చి బయటకు పంపవద్దని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో మైనర్ యువకులకు ద్విచక్ర వాహనం ఇస్తే మైనర్ల తో పాటు తండ్రి, వాహన యజమాని పై కేసులు నమోదు అవుతాయని ఇన్స్పెక్టర్ తెలిపారు.

## దీర్ఘకాల ప్రభుత్వ సేవల అనంతరం ఘన వీడ్కోలు

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- 11 మంది ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** సోమవారం కలెక్టరేట్ లో మే 31,2026 నాటికి పదవి విరమణ పొందిన 11 మంది ఉద్యోగుల పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఉద్యోగుల సేవలను కొనియాడారు.గిరిజన సంక్షేమ శాఖలో హెడ్మాస్టర్ గా పనిచేసిన అజ్మీర రాములు,దీటీ శ్రీనివాస్, సోషల్ స్కూల్ అసిస్టెంట్ గా పనిచేసిన శ్యామ్ సుందర్ రావు, కామాటి బోడ బాసు,రెవెన్యూ శాఖలో నాయబ్ తహసిల్దార్ గా పని చేసిన సయ్యద్ రెహ్మాన్,పశుసంవర్ధక శాఖ పరిధిలో లైవ్ స్టాక్ అధికారిగా పని చేసిన ఎన్.రాంబాబు, సత్తుపల్లి ఏరియా ఆసుపత్రిలో ఎంఎన్ఓ గా పని చేసిన రామ చంద్రరావు,పంచాయతీ శాఖలోని పంచాయతీ కార్యదర్శి ఎం.వెంకటరమణ, సర్వే ల్యాండ్ రికార్డ్స్ లో కార్యాలయ సపోర్టుగా పనిచేసిన ఫాతిమా, సెరికల్చర్ విభాగంలో డిప్యూటీ డైరెక్టర్ గా పని చేసిన ముత్యాలు అసిస్టెంట్ డైరెక్టర్ గా పని చేసిన రేణు శర్మ పదవి విరమణ వేడుకలు బాగా జరిగాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ 30 నుంచి 35 సంవత్సరాల పాటు ప్రభుత్వ సేవలు నిర్విరామంగా అందించి సోమవారం పదవి విరమణ పొందుతున్న అధికారులకు ,సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పదవీ విరమణ తర్వాత వారు జీవితం ప్రశాంతంగా, ఆరోగ్యవంతంగా జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.అనంతరం పదవి విరమణ పొందిన ఉద్యోగులను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, పదవి విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ పనులు వేగవంతం చేయండి ఎమ్మెల్యే రాగమయి

- అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**సత్తుపల్లి జూన్02(ప్రజా జ్యోతి )**పట్టణంలోని నిర్మాణంలో ఉన్న అంబేద్కర్, దోబీ ఘాట్ భవన నిర్మాణ పనులు జరుగుతుండటంతో, సోమవారం సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులను తొందరగా పూర్తి చేయాలని, క్వాలిటీ విషయంలో రాజీ పడవద్దని, ప్రజలకు త్వరగా సేవలందించే విధంగా పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఆమె వెంట మున్సిపల్ కమిషనర్ నరసింహ, మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,మున్సిపల్ అధికారులు,పట్టణ నాయకులు ఉన్నారు.

## రాష్ట్ర ఆవతరణ దినోత్సవ వేడుకలను నిర్వహించాలి



**నేలకొండపల్లి, జూన్ 1 ప్రజా జ్యోతి:**రాష్ట్ర ఆవతరణ దినోత్సవ వేడుకలను గ్రామ, గ్రామానా ఘనంగా నిర్వహించాలని నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోడాలి గోవిందరావు సూచించారు. నూతన మండల అధ్యక్షుడుగా నియమించిన సందర్భంగా మండలం లోని రాయగూడెం పంచాయతీ సర్పంచ్ బోయిన వేణు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...పార్టీని గ్రామ స్థాయి లో విస్తరించేందుకు ప్రతీ ఒక్కరూ పని చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి వెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేస్తారన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు మండలం లో. త్వరలోనే గ్రామ, బూత్ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ఆవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బోయిన నరసింహారావు, నాగరాజు, కృష్ణ, కోసూరి పానకాలు, ప్రసాద్ పాల్గొన్నారు.

## రైతు సంక్షేమ ప్రభుత్వం



**నేలకొండపల్లి, జూన్ 1 ప్రజా జ్యోతి:**తెలంగాణ రైతు సంక్షేమ ప్రభుత్వమని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు. స్థానిక రైతు వేదిక లో నేలకొండపల్లి సోసైటీ ఆధ్వర్యంలో సబ్సిడీ పై జీలుగులు పంపిణీ చేశారు. సోమవారం విత్తనాల పంపిణీ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...రైతు ను రాజు గా చూడలనే లక్ష్యంతో ప్రభుత్వం రైతుల కోసం అనేక పథకాలు ప్రవేశ పెడుతున్నట్లు తెలిపారు. బోనస్, మద్దతు ధర, సబ్సిడీ పై విత్తనాలు, యంత్ర పరికరాలు అందిస్తున్నట్లు తెలిపారు. సోసైటీల ద్వారా పచ్చిరొట్ట విత్తనాలను పొంది...సాగులో అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. రైతులు సబ్సిడీ ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సోసైటీ చైర్మన్ తీగ రమణయ్య, మండల వ్యవసాయాధికారి యం. రాధ. సోసైటీ కార్యదర్శి బమ్మం వెంకటేశ్వరు. కనపర్తి నాగేందర్, ఏఈవో లు దుర్గాభవాని, శిరీషా, అరవింద్, రైతు ప్రతినిధులు నల్లాని మల్లిఖార్జునరావు, ఉండమోదుగుల శ్రీను, రాము, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రామిశెట్టి కుటుంబాన్ని పరామర్శించిన - టిఆర్ఎస్ నాయకుడు



**వైరా జూన్ 1 ప్రజా జ్యోతి** వైరా మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదో వార్డుకు చెందిన భువన కార్మికుడిగా పనిచేస్తున్న రామిశెట్టి శ్రీనివాసరావు గత నెలలో వడదెబ్బ తగిలి అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసిందే, ఆయన దశదిన కర్మకి తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ వైరా నియోజకవర్గ ఇంచార్జ్ గౌరవరపు జగదీష్ హాజరై శ్రీనివాసరావు చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. టిఆర్ఎస్ పార్టీ అన్ని విధాల మృతుని కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు. ఆయన కుమారుడు రామ్ శెట్టి ఉపేంద్ర తో మాట్లాడారు. ధైర్యంగా ఉండాలని చెప్పారు పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు ఆయనతోపాటు టిఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన సర్పంచ్ చిన్నయ్య నాయక్



**రఘునాథపాలెం :ప్రజా జ్యోతి** రఘునాథపాలెం మండలంలోని కొర్లబోడు తండా గ్రామపంచాయతీలో గౌరవ సర్పంచ్ చిన్నయ్య నాయక్ అధ్యక్షతన కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఎన్ని ఆర్థిక సంక్షోభాలు ఉన్న పేదల కష్టాలు తీర్చాలనే ఆకాంక్షతో కళ్యాణ్ లక్ష్మి చెక్కులను మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆదేశాల మేరకు భూక్య రజిత ,గుగులోత్ రేవతి, భూక్యా పూజిత ,గుగులోత్ స్వర్ణ అను నలుగురు వధువులకు లక్ష 16 రూపాయల చెక్కును పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గిరిశాల వెంకటేశ్వర్లు గారు, రఘునాథ్ పాలెం మండల అధ్యక్షులు దేవ్ సింగ్ చౌహన్ , యువజన కాంగ్రెస్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ కోటేష్ నాయక్ , కిసాన్ సేల్ డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ కొంటెముక్కుల నాగేశ్వరరావు , మండల కాంగ్రెస్ నాయకులు మాలోత్ రాము , ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు బానోతు లాల్ సింగ్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు..
- అమరజీవులు వల్లపు ఐలయ్య-యశోదమ్మ స్మారక స్థూపం ఆవిష్కరణ...



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** అమరుల ఆశయ సాధన కోసం నేటి యువత కృషి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని తల్లంపాడు గ్రామంలో అమరజీవులు వల్లపు ఐలయ్య – యశోదమ్మల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు నిర్మించిన స్మారక స్థూపాన్ని నున్నా నాగేశ్వరరావు సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఐలయ్య–యశోదమ్మ చిత్రపటానికి స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఎం మండల నాయకులు వట్టికోట నరేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ.... తల్లంపాడు గ్రామాన్ని కాంగ్రెస్ కబంధ హస్తాల నుంచి విముక్తి చేసేందుకు వజ్జా వెంకయ్య ,బత్తినేని వెంకటేశ్వరరావు ,వల్లపు ఐలయ్య – యశోదమ్మల త్యాగం మరువలేనిదన్నారు.ఐలయ్య తన జీవితాంతం అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు.జీవితాంతం ఎర్ర జెండా నీడలో బతికిన మహనీయులు ఐలయ్య–యశోదమ్మ అన్నారు. నేడు వారి కుటుంబ సభ్యులు కూడా అదే ఎర్రజెండా బాటలో పయనిస్తుం డడం గొప్ప విషయం అన్నారు .పార్టీలో ఎన్ని అవాంతరాలు వచ్చినా, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పట్టిన జెండా వీడని వ్యక్తి ఐలయ్య అన్నారు. నిత్యం కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ కార్మికుల పక్షాన నిలబడిన వ్యక్తి ఐలయ్య అన్నారు. ఐద్వా సీనియర్ నాయకురాలు బుగ్గవీటి పెట్టి సరళ మాట్లాడుతూ... నేడు అధునాతన యుగంలో ఎర్రజెండా మోయటం అంటేనే ఇబ్బంది పడుతున్న రోజుల్లో తమ తల్లితండ్రుల వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని వారి కుమారులు వారి జ్ఞాపకార్థం స్తూపం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు.సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ మాట్లాడుతూ....కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను విమర్శించారు. ఎర్రజెండాకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరు శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు డాక్టర్ బత్తినేని వెంకటేశ్వరరావు,సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మ విష్ణు,మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు, ఏదులాపురం మున్సిపాలిటీ కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు నంద్ర ప్రసాద్, షేక్ బషీరుద్దీన్,సీఐటీయూ రాష్ట్ర నాయకులు పెరుమాళ్ళపల్లి మోహన్ రావు, మండల నాయకులు డాక్టర్ బత్తినేని రంగారావు, పొన్నం వెంకటరమణ, పాపిట్ల సత్యనారాయణ, నందిగామ కృష్ణ,పెండ్యాల సుమతీ,కోటి శ్రీనివాసరావు,పల్లె శ్రీనివాసరావు,గుడిబోయిన అరవింద్, యామిని ఉపేందర్, నువ్వుల నాగేశ్వరరావు, గుర్రం ఉదయ్,ఐలయ్య యశోదమ్మ కుమారులు రవి వెంకటేశ్వర్లు, గింజుపల్లి మల్లికార్జున్, బత్తినేని లక్ష్మీ, మడిపల్లి వెంకన్న, రాజశేఖర్, వజ్జా మల్లికార్జున్ నూతలపాటి వినోద్, కొప్పెర వర్మ, తుపాకుల నాగేశ్వరరావు, అవునూరి వెంకటేశ్వర్లు, దరిపల్లి సైదులు, వేల్పుల రాము,మునగంటి వెంకన్న,నాగరాజు, రేగళ్ల వెంకన్న, నర్సయ్య పాల్గొన్నారు.


## పంట అవశేషాలను తగలబెట్టబోమని రైతులతో ప్రతిజ్ఞ చేయించిన మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి





**పాలేరు ఆర్.సీ జూన్ 1 ప్రజాజ్యోతి** కూసుమంచి మండలంలోని గైగోళ్లపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పంట అవశేషాలను తగలబెట్టడం ద్వారా కలిగే అనర్థాలు వాటిని ఏ విధంగా భూమిలో కలియదున్నాలి అనే అంశంపై రైతులకు వివరించడం జరిగింది. అనంతరం నిషేధిత ఎచ్.టీ పత్తి సాగు, విత్తనాల కొనుగోలులో తీసుకోవలసిన జాగ్రత్తలు, విచక్షణా రహితంగా ఎరువులను వాడటం వలన కలిగే అనర్ధాలు , నానో ఎరువుల వినియోగం , నకిలీ విత్తనాలపై అవగాహన కల్పించడం జరిగింది. గ్రామాలలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు కానీ, మరెవరైనా వ్యక్తులు గాని విత్తనాలను అనుమతి లేకుండా విక్రయిస్తున్నట్లయితే వ్యవసాయ శాఖ వారికి వెంటనే సమాచారం అందించాలని తెలియజేశారు . అనంతరం రైతులతో పంట అవశేషాలు ఇకపై తగలబెట్టబోమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనూషసైదులు వ్యవసాయ విస్తరణ అధికారి అవినాష్ ,ప్రియాంక మరియు రైతులు పాల్గొన్నారు.

## మధిర మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన సామ్యూల్ బెన్డిక్ట్ ఇస్రాయిల్ పాల్



**మధిర ప్రజా జ్యోతి** డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆశయాలకు అనుగుణంగా మధిర మున్సిపాలిటీ అభివృద్ధిలో పాటుపడాలని కమిషనర్ కు సూచించిన మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత. మధిర నూతన కమిషనర్ గా సోమవారం బాధ్యతలు చేపట్టిన సామ్యూల్ బెన్డిక్ట్ ఇస్రాయిల్ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాతను ఇల్లిందలపాడు గ్రామంలో స్వయంగా పూల బొకేతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన మున్సిపల్ కమిషనర్ చైర్పర్సన్ సామినేని సుజాతను మున్సిపాల్టీలో ఉన్న సమస్యలను మరియు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. మధిర మున్సిపాలిటీలో 15 కోట్ల రూపాయలు నిధులతో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, అండర్ డ్రైనేజీ వర్కుతొ పాటు మధిర మున్సిపాలిటీ లో జరుగుతున్న అనేక కార్యక్రమ వివరాలను చైర్మన్ ను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత మధిర మున్సిపాలిటీలో జరిగే ప్రతి కార్యక్రమం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆశయాలకు అనుగుణంగా ఉండాలని కోరారు. ఎక్కడ అవినీతికి తావు లేకుండా చూడాలని కోరారు. మున్సిపాలిటీలో జరిగే ప్రతి పని పారదర్శకంగా ఉండాలని కోరారు. దీనికి స్పందించిన మున్సిపల్ కమిషనర్ మధిర మున్సిపాలిటీ అభివృద్ధిలో తగు పాత్ర పోషిస్తానని చైర్ పర్సన్ కు హామీ ఇచ్చారు.

## ఒంటి కాలు పై నిలబడి వివోఏల వినూత్న నిరసన



**ఎర్రుపాలెం ప్రజాజ్యోతి** మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయం వద్ద జరుగుతున్న వివోల నిరసన కార్యక్రమం సోమవారం కి 15వ రోజుకు చేరుకుంది వివోలు తమ హక్కుల కోసం పోరాడుతూ చేస్తున్న ఈ ధర్నాలో సోమవారం వినూత్నంగా ఒంటి కాలు మీద నిలబడి వివో లు తమ నిరసన వ్యక్తం చేశారు ప్రధానంగా కనీస వేతనం 20000 పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించాలని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి అర్హులైన వివో లను సీసీలుగా గుర్తించాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నారు ఇకనైనా మా ఆవేదనను ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు అర్థం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించాలని వారు కోరినారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష ఉపాధ్యక్షులు కనకదుర్గ రాణి హేమలత జ్యోతి సరోజిని ఏడుకొండలు సుజాత పద్మ దుర్గా భవ్య నాగమణి జ్యోతి సైదమ్మ వెంకటేశ్వరమ్మ నాగమణి కమలమహాలక్ష్మి పద్మజ పద్మ స్వర్ణ లత సూర్యకళ స్వప్న జ్యోతి రమణ స్వాతి వినాయకుమారి వజ్రకుమారి వరలక్ష్మి త్రివేణి కనక దుర్గా కృష్ణవేణి కనక దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## పడిశాల గోపయ్య పార్థివాదేహానికి పలువురు నివాళులు



**చింతకాని జూన్01ప్రజాజ్యోతి ప్రతినిధి** :మండలంలోని నాగులవంచ గ్రామ పంచాయితీ నందు ట్రాక్టర్ డ్రైవరు గా విధులు నిర్వహిస్తున్న మల్టీ పర్పస్ వర్కర్ పడిశాల గోపయ్య ఆదివారం సాయంత్రం ఆకస్మికంగా మృతి చెందాడంతో కుటుంబ సభ్యులు ఒక్కసారిగా కన్నీరు మున్నీరుగా విలపించారు గోపయ్య మరణంతో గ్రామంలోని పలువురు దిగ్భ్రంతి వ్యక్తం చేశారు. అయన కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలియజేస్తూ గ్రామ పెద్దలు తోటి వర్కర్స్, మిత్రులు గోపయ్య పార్థివాదేహానికి నివాళులు అర్పించారు

## పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కర్నాటి రామ కోటేశ్వరరావు
- చిరునోమల లో నూతన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశానికి హాజరైన నాయకులు



**బోనకల్, జూన్ 1 (ప్రజా జ్యోతి):** పేదల సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని బోనకల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్ఫూర్తితో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ఇందిరమ్మ ఇండ్లు" పథకం కింద మంజూరైన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం మండల పరిధిలోని చిరునోముల గ్రామంలో గురువారం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ బోనకల్ మండల అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు హాజరై నూతన ఇందిరమ్మ ఇంటినీ ప్రారంభించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందనీ ,ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా పేదల సొంతింటి కలను నెరవేర్చి, వారి ఆత్మగౌరవాన్ని నిలబెడుతున్న మని అన్నారు ఈ కార్యక్రమంలో ఎండిఓ రు రావత్ రమాదేవి బోనకల్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు రావినూతల గ్రామ సర్పంచ్ భూక్య భద్రు నాయక్ చిరునోముల సర్పంచ్ అనుమూల చంద్రకళ , ఉప సర్పంచ్ రఘు , క్లస్టర్ ఇంచార్జ్ శ్రీ శాస్త్రి , మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జనప్రియ కుమార్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిరుపతిరావు , మండల హౌసింగ్ ఇంజనీర్ గోపీనాథ్ , గ్రామ పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# జీలుగు విత్తనాలు రైతు మోయలేని భారం

- వరి విత్తనాలు సాగుపై స్పష్టత ఏది
- రైతు భరోసా వెంటనే చెల్లించాలి
- రైతు సంఘం డివిజన్ కార్యదర్శి రావుల రాజ బాబు




**కల్లూరు జూన్ 01 : ప్రజా జ్యోతి** రసాయనంక ఎరువులు వాడొద్దు . భూసారం దెబ్బతింటుంది అంటూ పచ్చి రొట్ట ఎరువులు సాగు చేయండి అంటూ ప్రచారం చేస్తూనే జీలుగు విత్తనాలను ధర రైతు మోయలేని విధంగా పెంచడం ఏమిటి అని రైతు సంఘం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి రావుల రాజబాబు ప్రశ్నించారు. మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో రైతు సంఘం మండల అధ్యక్షులు సామినేని హనుమయ్య అధ్యక్షతన సోమవారం సాయంత్రం సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డివిజన్ కార్యదర్శి రావుల రాజబాబు మాట్లాడుతూ జీలుగు విత్తనాలు ధర అమాంతంగా 5000 వేలకు పెంచి సబ్సిడీ 50% ఫోను 30 కేజీల బస్తా 2500 చెల్లించాలంటే రైతు మోయలేని భారంగా అభివర్ణించారు. ప్రభుత్వం పచ్చిరొట్ట ఎరువుల్ని సాగు చేయమంటుందా ? వద్దంటుందా అని ప్రశ్నించుకునే రోజులను వచ్చాయన్నారు. బీ ఆర్ఎస్ ప్రభుత్వంలో జీలుగు విత్తనాలు ధర సబ్సిడీ బోనం 750 రూపాయలు ఉండేదని ఇప్పుడు 2500 పెంచటంతో రైతులు మోయలేని భారంగా ఆందోళన చెందుతున్నారు. వ్యవసాయం చేసే రైతులకు అటు రసాయనగే ధరలు పెంచడమే కాకుండా జీలుగు విత్తనాలు ధరలు కూడా పెంచటం ఇది రైతు పక్షపాతం ప్రభుత్వ వ్యతిరేక ప్రభుత్వము అనేది ప్రభుత్వ స్పష్టం చేయాలన్నారు. రైతు భరోసా వ్యవసాయ సీజన్ ప్రారంభంలోనే రైతులకు అందిస్తే పెట్టుబడులకు ఉపయోగపడుతుందని ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాబోతున్న రబీ లో చెల్లించాల్సిన రైతు భరోసా ఇప్పుడు వరకు పూర్తి చేయలేదని వెంటనే రైతు భరోసా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ఈ ఖరీఫ్ సీజన్లో ప్రభుత్వం ప్రకటించిన వరి వంగడాలనే సాగు చేయాలంటున్న ప్రభుత్వం కనీసం ఆ విత్తనాలపై గ్రామాల్లో అవగాహన కూడా కల్పించడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం చూపిస్తున్న విత్తనాలు సాగు చేస్తే ఎకరానికి 25 బస్తాలు దిగుబడి కూడా రాదేమోనని ఇప్పుడే రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. తాము చెప్పిన వంగడాలు సాగు చేస్తేనే బోనస్ చెల్లిస్తామంటూ మరోవైపు ప్రచారం జరుగుతుంటే రైతులు సందిగ్ధంలో ఉండి ఎటు తేల్చుకోలేని పరిస్థితిలో ఉన్నారని వెంటనే వ్యవసాయ శాఖ ద్వారా వరి విత్తనాలపై అవగాహన కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం డివిజన్ నాయకులు మాదాల వెంకటేశ్వర రావు, మండల కార్యదర్శి ముదిగొండ అంజయ్య, తెగుళ్ల బాబు, కట్టా హనుమయ్య , నాయుడు నాగార్జున, షేకు హుసేన్, కట్టా సర్వేశ్వరరావు ముంతా మాధవరావు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆవతరణ దినోత్సవ వేడుకలను నిర్వహించాలి






**నేలకొండపల్లి, జూన్ 1 ప్రజా జ్యోతి :** రాష్ట్ర ఆవతరణ దినోత్సవ వేడుకలను గ్రామ, గ్రామానా ఘనంగా నిర్వహించాలని నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోడాలి గోవిందరావు సూచించారు. నూతన మండల అధ్యక్షుడుగా నియమించిన సందర్భంగా మండలం లోని మంగాపురం తండా అశోకా రాణి, ( రాధాకృష్ణమూర్తి ) ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...పార్టీని గ్రామ స్థాయి లో విస్తరించేందుకు ప్రతీ ఒక్కరూ పని చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి వెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేస్తారన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు మండలం లో. త్వరలోనే గ్రామ, బూత్ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ఆవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దీరావత్ బాలాజీ, మత్స్య పారిశ్రామిక సహకార సంఘ ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, గోబ్రియా తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు కాంగ్రెస్‌కు కొత్త సారథులు మండల అధ్యక్షుడిగా పోట్రు అర్జునరావు,

## టౌన్ అధ్యక్షుడిగా ఎస్.కె. ఉస్మాన్ నియామకం





**కల్లూరు, జూన్ 01: ప్రజా జ్యోతి** సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మరియు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ సంపూర్ణ అనుమతి, సిఫార్సుల మేరకు కల్లూరు మండల మరియు టౌన్ కాంగ్రెస్ నూతన అధ్యక్షుల నియామకానికి కాంగ్రెస్ అధిష్టానం ఆమోదం తెలిపింది. టీపీసీసీ అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణతో సంప్రదించిన అనంతరం ఈ నియామక ఉత్తర్వులు జారీ అయ్యాయి. నియోజకవర్గంలో పార్టీ కోసం అంకిత భావంతో పనిచేస్తున్న నాయకుల వివరాలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమర్పించిన ప్రతిపాదనల ఆధారంగా అధిష్టానం ఈ నిర్ణయం తీసుకుంది. నియమితులైన నూతన అధ్యక్షులు కల్లూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోట్రు అర్జునరావు కల్లూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్.కె. ఉస్మాన్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మరియు డాక్టర్ మట్టా దయానంద్ నూతన అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అధిష్టానం తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, కల్లూరు మండలం మరియు టౌన్ పరిధిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. నూతన కమిటీలతో కల్లూరు కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కానుందని పార్టీ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

## వర్గీకరణ ఫలాలు అందరు అనుభవించాలి

- ఎంఆర్పిఎస్ గ్రామ అధ్యక్షుడు కుక్కల గోపి



**ముదిగొండ జూన్ 01(ప్రజా జ్యోతి )** ముదిగొండ మండలం ముత్తారం గ్రామ పంచాయతీ లో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. మందకృష్ణ మాదిగ కొన్ని సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని ప్రారంభించి సుదీర్ఘకాలంగా పోరాటం చేసి మాదిగ, మాదిగ ఉపకులాలకు రిజర్వేషన్ కల్పించే విధంగా ఎన్నో ఉద్యమాలు చేసి ఎన్నో కష్టాలకు ఓర్చి వర్గీకరణ సాధించడం జరిగింది. వర్గీకరణ జరిగిన సందర్భంగా వర్గీకరణ ఫలాలు మాదిగలు అనుభవించాలన్నారు. దానికి ప్రతిఫలంగా గ్రామంలోని పిల్లలందరూ చదువుకొని ఉన్నత శిఖరాల అధిరోహించాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో మందకృష్ణ మాదిగ గ్రామ గ్రామాన బడిబాట కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జులు గ్రామ అధ్యక్షులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ నేపథ్యంలో గ్రామంలో ఉన్న పిల్లలందరినీ ఏకకృతం చేసి దీని మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి ఎమ్మార్పీఎస్ ముదిగొండ మండల ఇంచార్జ్ లంజపల్లి భద్రం,ముత్తారం ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు కుక్కల గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రబోయినపల్లి వాసికి డాక్టరేట్

- రసాయన శాస్త్రంలో విశిష్ట పరిశోధనలకు గుర్తింపు



**కల్లూరు, జూన్ 01: ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా కల్లూరు మండలం ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన దొడ్డపునేని కోటేశ్వరరావు రసాయన శాస్త్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. దొడ్డపునేని భాస్కర రావు, నాగమ్మ దంపతుల కుమారుడైన ఆయన క్యాన్సర్ నిరోధక లక్షణాలు కలిగిన రసాయన సమ్మేళనాల అభివృద్ధి, నానో పదార్థాల తయారీ, పరిశ్రమల వ్యర్థ జలాల శుద్ధి వంటి అంశాలపై విస్తృత పరిశోధనలు నిర్వహించారు. ఆయన సమర్పించిన పరిశోధన సిద్ధాంత గ్రంథానికి విశ్వవిద్యాలయం ఆమోదం తెలపడంతో పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేసింది. ప్రస్తుతం కోటేశ్వరరావు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో రసాయన శాస్త్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ గంటా చక్రపాణి, అకాడమిక్ డైరెక్టర్ ప్రొఫెసర్ పుష్ప చక్రపాణి, పరిశోధన పర్యవేక్షకులు, అధ్యాపకులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు ఆయనను అభినందించారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన యువ శాస్త్రవేత్తగా కోటేశ్వరరావు సాధించిన ఈ ఘనత ఎర్రబోయినపల్లి గ్రామానికి గర్వకారణంగా నిలిచింది.

## సైబర్ మోసాలు పై హవేలీ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం పట్టణంలోని ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ నందు సైబర్ మోసం ఫిర్యాదు పై కేసు నమోదు చేయనైనది. ఇట్టి పిర్యాదులో బాధితుడు ఖమ్మం అర్బన్ పరిధిలోని ప్రశాంతినగర్ కు చెందిన వ్యక్తి తన యొక్క బ్యాంకు ఖాతా నుండి అనధికారికంగా డబ్బులను సైబర్ మోసాగాలు మాయం చేసినట్లు ఫిర్యాదు నమోదు చేశారు.ఫిర్యాదు దారుడి కధనం ప్రకారం,బాధితుడికి ఇంస్టాగ్రామ్ లో వచ్చిన ఒక కేరళ లాటరీ యాడ్ ను క్లిక్ చేసి అందులో 4 లాటరీ టిక్కెట్స్ ను కొనుగోలు చేశాడు ఆ లాటరీ టిక్కెట్స్ ను వాట్సాప్ లో అతనికి పంపినారు. తాను కొనుగోలు చేసిన లాటరీ టిక్కెట్స్కు రూపాయలు 12,00,000/– గెలుచున్నావు అని చెప్పి అతని ప్రలోభ పెట్టి అతని వద్ద నుండి టాక్స్ కట్టాలి అని వారు చెపాగా దానిని నమ్మి తన వద్ద నుండి 4,10,351 రూపాయలు సైబర్ మోసాగలకు పంపినాడు.పర్యవసానం గా తాను అట్టి మొత్తాని కోల్పోయినాడు.తర్వాత అతని నుండి ఎటువంటి స్పందన లేకపోవడంతో వెంటనే ఖానాపురం హవేలి పోలీస్ వారిని సంప్రదహించగా వారు సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ సెంటర్ 1930 కు ఫోన్ చేసి పిర్యాదు నమోదు చేసి ఇట్టి విషయం పై ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ నందు క్రై. నేం.297/2026 U/s. 318(4) BNS 66D IT ACT క్రింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు నిర్వహిస్తునట్లు గా ఖానాపురం హవేలి పోలీస్ వారు తెలిపినారు ,ప్రజలకు విజ్ఞప్తి ప్రజలను అప్రమత్తంగా ఉండాలని,నిరుద్యోగులను, ఇంట్లో ఉండే మహిళలు, ఇతరులకు అధిక లాబాలు వస్తాయని పెట్టుబడులు పెట్టాలని అదే విదముగా లాటరీ లు అని బాహుమతులు గెలిచారని ప్రలోభ పెట్టి అమాయక ప్రజల బ్యాంక్ ఖాతాల నుండి వారి ప్రమేయం తోను మరియు వారి ప్రమేయం లేకుండా సైబర్ నెరస్తులు డబ్బు లను వారి ఖాతాల కు మల్లిస్తునారు. కావున పెట్టు బడులు పెట్టే ముందు వాస్తవికతను పరిశీలించి పెట్టుబడులు పెట్టాలని, అనధికారిక యాప్ ఫైల్స్ ను క్లిక్ చేయవద్దు,సైబర్ నెరగాలు ఇతర మార్గాల ద్వారా బాధితుల బ్యాంక్ ఖాతాలు ఖాళీ చేస్తారు కావున అప్రమత్తంగా వుంటే ఇట్టి సైబర్ నేరాలను నీయంత్రించ వచ్చు అని ప్రతి ఒక్కరూ ఇట్టి సైబర్ నేరాల పై అవగాహన తో వ్యవహరించాలి.

## గూడు కట్టుకున్న సంతోషం....!

- ఇందిరమ్మ గృహ ప్రవేశాలు




**నేలకొండపల్లి, జూన్ 1 ప్రజా జ్యోతి :** గతేడాది ఫిబ్రవరి లో శ్రీకారం చుట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం పురోగతి చాటుకుంది. మండలం లోని తొలి విడత 450 ఇళ్లు మంజూరు కాగా...ఎట్టకేలకు ఇళ్ల ను నిర్మించుకున్నారు. మండలం లోని మంగాపురంతండా, మోటాపురం తదితర గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాల ను సోమవారం నిర్వహించారు. ఇంటి ని నిర్మించుకున్న లబ్ధిదారులలో గృహ ప్రవేశాల సందర్భంగా సంబురంలో పాల్గొన్నారు. సొంతింటి కల నెరవేరిందని పేదింట సంతోషంలో పాలుపంచుకున్నారు. మంగాపురంతండా సర్పంచ్ ధీరావత్ ఆశోకరాణి చేతుల మీదుగా గృహ ప్రవేశాల కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ధీరావత్ బాలాజీ, మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, గోబ్రియా తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ తహసిల్దార్ గా సిహెచ్ సుధాకర్ బాధ్యతలు



**బోనకల్, జూన్ 1 (ప్రజా జ్యోతి) :** బోనకల్ మండల తాహసిల్దార్ గా చల్లూరి సుధాకర్ సోమవారం అధికార బాధ్యతలు స్వీకరించారు. గతంలో బోనకల్ తాహసిల్దారు గా విధులు నిర్వహించిన మద్దెల రమాదేవి పదోన్నతి పై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా నల్గొండకు బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో కామేపల్లి మండలంలో తాహసిల్దారు గా విధులు నిర్వహిస్తున్న చల్లూరి సుధాకర్ బదిలీపై బోనకల్ కు వచ్చి బాధ్యతలు తీసుకున్నారు. బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ కు నాయబ్ తాహసిల్దార్ అజ్మీరా లక్ష్మణ్, గిర్దావర్ జంగం గూడెం మైథిలి , తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది నూతన తహసిల్దార్ కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ సిహెచ్ సుధాకర్ మాట్లాడుతూ... తాహసిల్దార్ కార్యాలయానికి వచ్చే సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని, మండల ప్రజలకు సంపూర్ణమైన సేవలు అందించడమే తన లక్ష్యం అన్నారు. కావున వివిధ రాజకీయ పార్టీల నాయకులు , మండల ప్రజలు తమకు సహకరించాలని కోరారు.

## ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శన ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి జూన్01(ప్రజా జ్యోతి)** పట్టణంలోని స్టెప్ అప్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో,స్థానిక కళాభారతలో నృత్య ప్రదర్శన పోటీలను ఏర్పాటు చేశారు. ఈ పోటీలను పరిశీలించేందుకు స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరై పరిశీలించారు. పోటీలు అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాన్స్ అకాడమీలో మణి వేసవి దృష్ట్యా చిన్నారులకు మంచిగా డాన్స్ నేర్పించడం అభినందనీయమని, దీని ద్వారా పిల్లలు బయటికి వెళ్లకుండా ఉంటారని, వాళ్లలో ఉన్న నైపుణ్యం కూడా వృద్ధి చెందుతుందని ఆనందం వ్యక్తం చేశారు. ఆమె వెంట మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, చిన్నారులు,తల్లిదండ్రులు ఉన్నారు.

# వివోఏల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి

- మాజీ జడ్పిటిసి చైర్మన్ లింగాల కమలారాజు
- వివోఏ లకు కనీస వేతనం 26000వేల రూపాయలు ఇవ్వాలి
- సర్వ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ కల్పించాలి
- అర్హులైన వివోఏలను సిసిలుగా పదోన్నతి కల్పించాలి
- వివోఏల కు ఆరోగ్యం బీమా ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి



**చింతకాని జూన్ 1 ప్రజాజ్యోతి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ఐకెపి వివోఎల జెఎసి పిలుపుమేరకు కు చింతకాని మండలం ఖమ్మం జిల్లా ఐకెపి వివోఏలు 15వ రోజు సమ్మెలో భాగంగా మాజీ జడ్పిటిసి చైర్మన్ లింగాల కమల్ రాజు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు వారు మాట్లాడుతూ వివోఏల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో వివోఏల తో కలిసి ఎంతటి పోరాటానికైనా సిద్ధమని తెలియజేసినారు వివోఏలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పనిచేస్తున్నారని వారి శ్రమకు తగ్గ వేతనం చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని కోరినారు వారికిచ్చే 5000రూపాయలు వేతనంతో వారి కుటుంబాలు ఎలా గడుస్తాయో ఒక్కసారి ప్రభుత్వం ఆలోచించాలని వివోఏలు శ్రమ దోపిడీకి గురి అవుతున్నారని వారి న్యాయపరమైన డిమాండ్ పరిష్కరించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించినారు ఇప్పుడు గ్రామీణ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న సీతక్క ఆనాడు ప్రతిపక్షంలో ఉండి వివో ఎల కు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని అసెంబ్లీ సాక్షిగా అడిగినారు ఇప్పుడు ఆ విషయాన్ని మర్చిపోయి గ్రామీణ అభివృద్ధి సంస్థలో పనిచేస్తున్న వివోఏల ను రోడ్లపైకి తీసుకువచ్చినారు ఒక్కసారి ఆలోచించి వారి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు,వివోఏలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, సర్వ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, అర్హులైన వివోఏలను సీసీలు పదోన్నతి కల్పించాలని, వివోఏల కు ఆరోగ్య బీమా, ప్రమాద బీమా సౌకర్యం 20 వరకు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ నాయకులు మంకెన రమేష్, మాజీ వైస్ ఎంపీపీ గురుజాల హనుమంతరావు కోమట్లగూడెం సర్పంచ్ పరిశుద్ధ రావు,నాగిలిగొండ మాజీ సర్పంచ్ చాట్ల సురేష్ బిఆర్ఎస్ నాయకులు జి శ్రీనివాస్ రావు బొడ్డు వెంకట రామారావు కొండల రావు మండల పరిధిలో పనిచేస్తున్న అందరూ వివోఏలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం

- పాల్గొన్న మండల అధికారులు కాంగ్రెస్ నాయకులు






**చింతకాని జూన్01ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన లక్ష ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా చింతకాని మండలలోని నరసింహాపురం, బొప్పారం ,రామకృష్ణాపురం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మండల అధికారులు,మండల కాంగ్రెస్ కమిటీ హాజరై, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నాగమణి – అంజి దంపతుల నూతన గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్ మాట్లాడుతూ,పేదలకు సొంత ఇంటి కలను సాకారం చేయాలనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. తొలి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇళ్లు కేటాయించగా, రాష్ట్రవ్యాప్తంగా ఒకే సమయంలో లక్ష ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు.ఇంకా రెండు మూడు రోజుల్లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల జాబితాను ప్రకటించి, ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కార్యాచరణను అమలు చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు, హౌసింగ్ ఏఈ సుప్రియ,మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర రావు, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు నన్నాక శ్రీనివాసరావు,ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మడుపల్లి భాస్కర్,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కొప్పుల గోవింద రావు,మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్,మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ సట్టు వెంకటేశ్వర్లు,సర్పంచులు ఓర్సు వీరభద్రం, లోయ ఉపేందర్, ఉప సర్పంచ్ వంగూరి రమేష్,కాంగ్రెస్ నాయకులు తిరుపతి గోవిందరావు,తూము కోటేశ్వరావు,తూము అంజయ్య,కొర్లపాటి అంజి, జోనబోయిన వెంకటేశ్వర్లు,గాదె రామారావు,చిరంజీవి,చిర్ర సుబ్బయ్య,హలీం,కర్రి వెంకటేశ్వర్లు,తదితరులు పాలుగోన్నారు.

## మూగజీవుల పాలిట ఆపద్బాంధవుడు బెజ్జంకి శ్రీనివాస్

- 12 ఏళ్లుగా కొనసాగుతున్న నిరంతర సేవలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** మూగజీవుల పాలిటి ఆపద్బాంధవుడు బెజ్జంకి శ్రీనివాస్ గడిచిన 12 ఏళ్లుగా కొనసాగుతున్న నిరంతర సేవలో అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.సమాజంలో మనుషుల కోసం ఆలోచించే మనుషులు ఎందరో ఉన్నా, నోరు లేని జీవుల ఆకలి ,ఆర్తనాదాలను గుర్తించి వాటి కోసం నిరంతరం శ్రమిస్తున్న శ్రీనివాస్ సేవలు ఎంతో అభినందనీయం.శ్రీనివాస్ చేపడుతున్న సేవా కార్యక్రమాల వివరాలు,సమాజానికి ఆయన చేస్తున్న విజ్ఞప్తి ఫంక్షన్ హాళ్లలో **అన్నం వృథా చేయకండి: శ్రీనివాస్ పిలుపు** వివాహాలు, శుభకార్యాలు జరిగే ఫంక్షన్ హాళ్లలో టన్నుల కొద్దీ ఆహారం వృథాగా పారేయడంపై శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు.ఆ మిగిలిపోయిన అన్నాన్ని పారేయకుండా, ఆకలితో అలమటించే మూగజీవులకు (వీధి కుక్కలు, పశువులు) అందిస్తే వాటి ఆకలి తీరుతుందని ఆయన కోరుతున్నారు.నిర్వాహకులు,ప్రజలు స్పందించి వృథా ఆహారాన్ని తమకు అందిస్తే, వాటిని సేకరించి జంతువులకు తినిపించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.వీధి సునకాలకు ఉచిత ఆపరేషన్లు వీధి కుక్కల సంఖ్య అదుపు తప్పకుండా, అలాగే అవి అనారోగ్యాల బారిన పడకుండా శ్రీనివాస్ తన స్వంత ఖర్చులతో,స్వయం సేవలో భాగంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.అనుభవజ్ఞులైన వెటర్నరీ (పశు వైద్య) డాక్టర్లను సంప్రదించి,వీధి సునకాలకు సురక్షితంగా ఆపరేషన్లు (కుటుంబ నియంత్రణ మరియు ఆరోగ్య చికిత్సలు) చేయిస్తున్నారు.దీనివల్ల స్థానికులకు వీధి కుక్కల సమస్య తగ్గడమే కాకుండా,జంతువుల ఆరోగ్యం కూడా మెరుగవుతోంది.ఎండ తీవ్రతకు ఎండకుండా నీటి తొట్ల ఏర్పాటుమూగజీవుల పట్ల ప్రేమ, దయ ఉన్న తోటి వ్యక్తులను,స్నేహితులను సమకూర్చుకుని శ్రీనివాస్ ఒక బృందంగా ఏర్పడ్డారు.వేసవి కాలంలో మరియు సాధారణ రోజు ల్లో పక్షులు, జంతువులు తాగునీరు లేక అల్లాడకూడదనే ఉద్దేశంతో పట్టణంలోని పలు ప్రాంతాల్లో నీటి తొట్లను ఏర్పాటు చేస్తున్నారు.ఈ నీటి తొట్లలో ప్రతిరోజూ స్వచ్ఛమైన నీటిని నింపుతూ,మూగజీవుల దాహార్తిని తీరుస్తున్నారు.

**బెజ్జంకి శ్రీనివాస్ సందేశం:** "సృష్టిలో ప్రతి జీవికి జీవించే హక్కు ఉంది. నోరు లేని జీవులపై జాలి చూపించడం మన బాధ్యత.ఫంక్షన్ హాళ్ల నిర్వాహకులు అన్నాన్ని వృథా చేయకుండా మాకు సహకరించాలని, అలాగే ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు పక్షులు, జంతువుల కోసం కొద్దిగా నీటిని ఉంచాలని ప్రార్థిస్తున్నాను.పన్నెండేళ్లుగా ఎన్నో అవరోధాలు ఎదురైనా వెనకడుగు వేయకుండా మూగజీవుల సేవలో తరిస్తున్న బెజ్జంకి శ్రీనివాస్ ని స్థానిక ప్రజలు,స్వచ్ఛంద సంస్థలు అభినందిస్తున్నాయి. ఆయన చేస్తున్న ఈ బృహత్తర కార్యానికి ప్రభుత్వంతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.